# NAAC 'A' Grade for KITS Warangal

STATE BUREAU
Warangal Urban

Kakatiya Institute of Technology and Science, Warangal (KITSW), an autonomous institute under Kakatiya University, Warangal, has been accredited with 'A' grade by National Assessment and Accreditation Council (NAAC), New Delhi.

Principal K Ashoka Reddy said NAAC peer team had visited KITS Warangal on September 28 and 29, 2018.

The result of was announced on November 2, 2018 and KITSW was accredited A grade as it scored 3.21 of 4.0 CGPA.

# కిట్స్ కళాశాలకు నాక్ ఎ గ్రేడ్



మనతెలంగాణ/హసన్‌పర్తి: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 57వ డివిజన్ ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు నాక్ ఎగ్రేడ్ గుర్తింపు దక్కిందని కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ అసెస్‌మెంట్ ఎక్రిడిటేషన్ కౌన్సిల్(నాక్) న్యూ ఢిల్లీ పీర్ టీమ్ కిట్స్ వరంగల్‌ను సందర్శించింది. ఈనెల నవంబర్ 2న నాక్ తన 33వ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కిట్స్ వరంగల్‌కు ఎ గ్రేడ్ అవార్డును ప్రకటించిందన్నారు. మొత్తంస్కోరు 4.0 సిజిపిఎకు గాను కిట్స్ వరంగల్ 3.21 స్కోరు సాధించిందని తెలిపారు. ఈ నాక్ కమిటీ ముఖ్యంగా ఏడు అంశాలను పరిగణనలోకి తీసుకొని వీటిని ఆధారంగా చేసుకొని గ్రేడ్‌లను ఇస్తుంది. ఆ అంశాలు కరికులమ్ యాస్పెక్ట్స్ టీచింగ్ లర్నింగ్ విధానం సర్చ్ ఇన్నోవేషన్ ఎక్స్టెన్షన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లర్నింగ్ రిసోర్స్ స్టూడెంట్ సపోర్ట్ ప్రొగ్రెషన్ గివర్‌నెస్ లీడర్‌షిప్ మేనేజ్‌మెంట్ ఇనిస్టిట్యూషనల్ బెస్ట్ ప్రాక్టీసస్ మొదలగునవని తెలిపారు. అనంతరం ఈసందర్భంగా రాజ్యసభ సభ్యులు, కిట్స్ కళాశాల సెక్రటరి, కరస్పాండెంట్ కెప్టెన్ లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహాయసహకారాలతో కిట్స్ కళాశాల అధ్యాపక బృందం నైపుణ్యతతో విద్యార్థుల పట్టుదలతో ఈ విజయం రావడం సంతోషంగా ఉందని అ న్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల వారి తల్లిదండ్రులను అభినందించి శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గవర్నింగ్ బాడీ డాక్టర్ మూర్తిరాజు, ట్రెజరర్ నారాయణరెడ్డి, వివి ధ విభాగాల డీన్‌లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, పిఆర్ఒ ప్రభాకరచారి, సిబ్బంది విద్యార్థులు ఒకరిఒకరు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆనందోత్సాహాలతో మిఠాయిలను పంచుకున్నారు. దీంతో కిట్స్ కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

**కిట్స్‌లో వనభోజనాలు**

గ్రేటర్ వరంగల్ పరిధి 57వ డివిజన్ పరిధిలోని ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం వనభోజనాల కార్యక్రమం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు హాజరై మాట్లాడారు. ప్రతి సంవత్సరం కిట్స్ కళాశాల బోధనేతర సిబ్బంది, విద్యార్థులు సంయుక్తంగా కార్తీకమాసాన్ని పురస్కరించుకొని నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. గత 20 సంవత్సరాలుగా కులమతాల కతీతంగా అందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి ఒకేచోట చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం కళాశాల యాజమాన్యానికి, కళాశాల సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.